# న్యాయవాదులు నిత్య విద్యార్థులు

సదస్సులో మాట్లాడుతన్న జస్టిస్ ఎం.సీతారామమూర్తి, చిత్రంలో తదితరులు

**జస్టిస్ ఎం.సీతారామమూర్తి**

చిక్కడపల్లి, మార్చి 1: న్యాయవాదులు నిత్య విద్యార్థులేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కమిషనర్ చైర్మన్ జస్టిస్ ఎం.సీతారామమూర్తి అన్నారు. పొత్తూరి భారతి ఫౌండేషన్, న్యామిత్ర అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ ఎం.సీతారామమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పెద్దలను, ఉపాధ్యాయులను గౌరవించడంతో పాటు నిజం మాట్లాడాలని అన్నారు. సమావేశంలో ఫౌండేషన్ చైర్మన్, సుప్రీం కోర్టు అడ్వకేట్ పి.సురేశ్ కుమార్, సీనియర్ అడ్వికేట్ బి.వేణుగోపాల్ రావు, ఐలు తెలంగాణ అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ, ఐలు ఏపీ అధ్యక్షుడు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## మల్లేపల్లిలో ఎంపీ ఓవైసీ పర్యటన

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లో శుక్రవారం ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నాంపల్లి యూసుఫియన్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం, శుక్రవారం సామూహిక ప్రార్థనలలో పాల్గొన్న ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. – అబిడ్స్ మార్చి 1

## ఆసిఫ్‌నగర్‌లో ఎమ్మెల్యే ..

ఆసిఫ్‌నగర్ డివిజన్ న్యూకిషన్ నగర్‌లో నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మజీద్ హుస్సేన్, ఎంఐఎం కార్పొరేటర్ ఎండీ మూసాతో కలిసి పర్యటించారు. కార్యక్రమంలో స్థానికులతో ఎమ్మెల్యే పలు సమస్యలపై చర్చించారు. – మెహిదీపట్నం మార్చి 1

## బధిరులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

చిక్కడపల్లి, మార్చి 1: బధిరులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్(డీఎస్‌డీ) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బాగ్ లింగంపల్లిలో సొసైటీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి సమాజంలో దివ్యాంగులను చిన్నచూపు చూస్తున్నారని, ఇంకా వారి కుటుంబ సభ్యులే చులకనగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బధిర మహిళలపై అత్యాచారాలు పెరడగం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. బధిర మహిళపై అత్యాచారాలను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుకోవాలని డిమాండ్ చేశారు.

## బెల్ట్ షాపులను మూసేయాలని మంత్రి జూపల్లికి వినతి

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 1: రాష్ట్రంలో బెల్టు షాపులను మూసివేసివేయడంతో పాటు వైన్స్ షాపుల వద్ద పర్మిట్ రూమ్‌లను అరికట్టాలని బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.దామోదర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ సలహాదారు బి.బాలరాజ్ గౌడ్, గౌరవ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇ.రామకృష్ణ, పి.రాజు గౌడ్, కోశాధికారి శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శులు పల్లె నర్సింగరావు, జి. శ్రీనివాస గుప్త, వి. నిరంజన్ గౌడ్, జి. బాలరాజ్ గౌడ్, తిరుపతయ్య గౌడ్ ఉన్నారు.

## డ్రైనేజీ పైపులైన్ పనులకు పరిశీలన

అడిక్‌మెట్ డివిజన్ విద్యానగర్‌లో చేపడుతున్న డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను శుక్రవారం జల మండలి డీజీఎం మోహన్ రాజ్ పరిశీలించారు. పనులు సాగుతున్న తీరును వాకబు చేసిన ఆయన నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కె.సురేందర్, పవన్‌రెడ్డి పాల్గొన్నారు. – ముషీరాబాద్, మార్చి 1

## 3న భారతరత్న పీవీ నరసింహా రావు పురస్కార సభ

రవీంద్రభారతి, మార్చి 1: మాజీ భారత ప్రధాని పీవీ నరసింహారావుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారత రత్న ప్రకటించిన సందర్భంగా, ఈ నెల 3వ తేదీన రవీంద్రభారతిలోని మెయిన్ హాల్‌లో పురస్కార సభను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ బ్రాహ్మణ జేఏసీ కన్వీనర్ జమలాపురపు శ్రీనివాస్ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ సభకు ముఖ్య అతిథులుగా శాసనసభా వ్యవహారాలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ఆత్మీయ అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఐఏఎస్‌లు హాజరు కానున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. పీవీ కుటుంబ సభ్యులకు మంత్రి శ్రీధర్‌బాబుచే సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమానికి బ్రాహ్మణులు అధిక శాతంలో హాజరుకావాలని ఆయన చెప్పారు. అనంతరం పీవీ నరసింహారావు పురస్కార సభకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రజనీరావు, గూడ రాజేశ్వరరావులు తదితరులు పాల్గొన్నారు.

## జానకి, హేమసుందర్‌లకు విశ్వనాథ్ పురస్కారం

కళా తపస్వీ డా.కాశీనాథుని విశ్వనాథ్ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సాంస్కృతిక బంధు సారిపల్లి కొండల్‌రావు సారథ్యం, యువ కళావాహిని ఆధ్వర్యంలో డబ్బింగ్, ప్రముఖ సినీనటి జానకి, ప్రముఖ నటుడు హేమసుందర్‌లకు విశ్వనాథ్ విశిష్ట నటనా పురస్కార ప్రదానోత్సవం శుక్రవారం రవీంద్రభారతిలో జరిగింది. సారిపల్లి కొండలరావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్, విశిష్ట అతిథిగా డా.పాలకుర్తి మధుసూదనరావు, డా.మామిడి హరికృష్ణ ఏడిద రాజా పి. జ్యోతి, లంకా లక్ష్మినారాయణ పాల్గొన్నారు. – రవీంద్రభారతి, మార్చి 1

## దివాకర బాబు గొప్ప సాహితీవేత్త

### ప్రముఖ సినీ హాస్య నటులు బ్రహ్మానందం

దివాకర బాబు నాటకములు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వివిధ రంగాల నిపుణులు

రవీంద్రభారతి, మార్చి 1: దివాకర బాబు గొప్ప సాహితీవేత్త అని ప్రముఖ సినీ హాస్య నటులు బ్రహ్మానందం అన్నారు. మినిస్టరీ ఆఫ్ కల్చర్, గవర్నమెంట్ ఆఫ్ గోవడ క్రియేషన్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో దివాకర బాబు రచన, డా. వెంకట్ గోవాడ దర్శకత్వంలో రూపొందించిన 'భూతకాలం నాటకం, దివాకరబాబు నాటకములు – పుస్తకావిష్కరణ' సభ శుక్రవారం రవీంద్రభారతిలోని మెయిన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాస్య బ్రహ్మ ప్రముఖ సినీ నటులు డా.బ్రహ్మానందం, గౌరవ అతిథిగా ప్రముఖ సినీ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, ప్రముఖ సినీ నిర్మాత అచ్చిరెడ్డి, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణలు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి భూత కాలం నాటకం, దివాకరబాబు నాటకములు పుస్తకావిష్కరణ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్యనటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ, దివాకరబాబు నాటక రంగానికే వన్నె తెచ్చిన మహనీయుడని, అంతరించిపోతున్న నాటక రంగానికి ప్రాణం పోశారని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత నటులు ఎల్బీ శ్రీరాం, ప్రముఖ రంగస్థల దర్శకుడు గుంటూరు శాస్త్రి, డి.రామకోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## సున్నా కరెంటు బిల్లుల జారీ షురూ..

సున్నా కరెంటు బిల్లులు జారీ చేస్తున్న ఏడీఈ సీనయ్య, ట్రాన్స్‌కో సిబ్బంది

అంబర్‌పేట, మార్చి 1: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడకం ఉన్న అందరికీ సున్నా కరెంటు బిల్లుల జారీ శుక్రవారం నుంచి మొదలైంది. విద్యుత్ బిల్లులతో ఆహార భద్రత(రేషన్) కార్డు అనుసంధానమైన వినియోగదారులకు గృహజ్యోతి వర్తించనుంది. ట్రాన్స్‌కో అంబర్‌పేట సబ్ డివిజన్ పరిధిలోని రామాలయం, గోల్నాక, అంబర్‌పేట సెక్షన్ల పరిధిలో ఏడీఈ సీనయ్య నేతృత్వంలో ఆయా సెక్షన్ ఏఈలు, సిబ్బంది ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి జీరో బిల్లులను జారీ చేశారు. బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసిన యంత్రాలతో వెళ్లి జీరో బిల్లులను ఇచ్చారు. మార్చి 1 నుంచి ఈ ప్రక్రియ అన్ని సెక్షన్లలో ప్రారంభించాలని సీఎండీ ఆదేశాల మేరకు ఫిబ్రవరి నెల ఖాతాలను ముగించి, మార్చి వివరాలను బిల్లింగ్ యంత్రాల్లో లోడ్ చేశారు.

### అర్హత ఉండి సున్నా బిల్లు రాకపోతే....

అర్హత ఉండి సున్నా బిల్లు రాకపోతే జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెప్పారు. ఆహార భద్రత కార్డు, దీనికి లింక్ చేసిన ఆధార్, గృహ విద్యుత్ కనెక్షన్ నంబర్‌ను దరఖాస్తుతో పాటు సమర్పించాలని తెలిపారు. వీటిని విద్యుత్ సిబ్బంది పరిశీలించి అర్హుల జాబితాలో చేరుస్తారని, తర్వాతి నెల నుంచి సున్నా బిల్లు వస్తుందని, అవసరమైతే సవరించిన బిల్లు జారీ చేస్తామన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం కాళేశ్వరంపై కాంగ్రెస్ బురద

### బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ

ముఠా జయసింహ నేతృత్వంలో మేడిగడ్డకు తరలివెళ్తున్న నాయకులు

చిక్కడపల్లి, మార్చి 1: రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై బురదజల్లుతుందని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టి ఛలో కాళేశ్వరం కార్యక్రమంలో మేడిగడ్డకు శుక్రవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జయసింహ నేతృత్వంలో గాంధీనగర్ డివిజన్ నుంచి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ముఠా జయసింహ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో రైతులకు ఎంతో మేలు జరిగిందని, కాళేశ్వరంతో భూగర్భ జలాలు పెరిగాయన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసమే కాళేశ్వరంపై రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ముఠా నరేశ్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, భాస్కర్, శ్రీకాంత్, సాయి చాణిక్యరెడ్డి, దేవయ్య పాల్గొన్నారు.

## నిత్య యాన్వల్ కల్చరల్ ఫెస్ట్

నిత్య స్కూల్ యాన్వల్ కల్చరల్ ఫెస్టువల్‌ను శుక్రవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రముఖ విద్యావేత్త న్యూ ఎరా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రావణ్ కుమార్, బాగ్ అంబర్‌పేట్ కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సంద్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి.రమాదేవి, కరస్పాండెంట్ జి.భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు. – చిక్కడపల్లి, మార్చి 1

## మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలి

మంచినీటి సరఫరా విషయమై ఏఈ మజీద్‌తో చర్చిస్తున్న కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్‌పేట, మార్చి 1: ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంచినీటి ఎద్దడి లేకుండా ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించడమే లక్ష్యంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. మంచినీటి సరఫరాపై వాటర్ వర్క్స్ ఏఈ మజీద్‌తో ఆయన శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, వేసవికాలంలో ప్రజలకు మెరుగైన మంచినీటి సరఫరా అందించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో రమేష్, రవి పాల్గొన్నారు.

## మెగా ప్లేస్‌మెంట్‌డ్రైవ్

విద్యానగర్ వివేకానంద డిగ్రీ కాలేజ్‌లో శుక్రవారం మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకులు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా, ఆయా సంస్థల పనితీరును విద్యార్థులకు వివరించారు. అనంతరం పలువురు విద్యార్థులను తమ సంస్థలలో ఉద్యోగాల కోసం ఎంపిక చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుకన్య, అధ్యాపకులు డాక్టర్ ఎం.అనిల్ కుమార్, సుచిత్రాసింగ్, బంగ్లా భారతి, రవిప్రసాద్, వెంకట ఈశ్వర్, తిరుపతి, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, మార్చి 1

## 3న చెవి, ముక్కు ఉచిత మెగా వైద్య శిబిరం

ఉచిత వైద్య శిబిరం బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్లు టీవీ శ్రీనివాస్, శ్రేయా మహేంద్ర, ఏఆర్ రెడ్డి, టీవీ సిద్ధార్థ

కాచిగూడ, మార్చి 1: ముందస్తు చికిత్సలతో చెవి, ముక్కు వ్యాధులను నయం చేయవచ్చునని సాయికృష్ణ న్యూరో దవాఖాన మేనేజింగ్ డైరెక్టర్ జి.రాంరెడ్డి అన్నారు. దవాఖానలో విలేకరులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 3న(ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పేదల కోసం కాచిగూడ సాయి కృష్ణ సూపర్ స్పెషాలిటీ న్యూరో దవాఖానలో హెడ్, నెక్ సర్జన్, ఈఎన్‌టీ డాక్టర్ శ్రేయామ హేంద్ర నేతృత్వంలో ఉతంగా చెవి, ముక్కు వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ చెవి, ముక్కు వైద్య శిబిరాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 97050 50333, 93947 02892లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టివి శ్రీనివాస్, ఏఆర్ రెడ్డి, టీవీ సిద్ధార్థ, సిబ్బంది పాల్గొన్నారు.

## నాలాలో పూడిక తొలగింపు

నాలాలో మట్టిని తొలగింపజేస్తున్న కార్పొరేటర్ బి.పద్మా వెంకటరెడ్డి

అంబర్‌పేట, మార్చి 1: బాగ్ అంబర్‌పేట డివిజన్ శాంతినగర్, నందనవనం నుంచి తిలక్‌నగర్ మెయిన్ రోడ్డు వరకు ఉండే నాలాలో పేరుకుపోయిన చెత్తా చెదారం, ఇతర వ్యర్థాలను డివిజన్ కార్పొరేటర్ బి.పద్మా వెంకటరెడ్డి శుక్రవారం జేసీబీతో తొలగించారు. ఈ నాలా మొత్తం వ్యర్థాలతో నిండిపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతుండటం, ఇంకా మురుగునీరు చేరి దుర్వాసన రావడంతో తొలగింపు చేపట్టారు. ఈ విషయం కార్పొరేటర్ దృష్టికి రావడంతో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కెంచె మహేష్, మిర్యాల శ్రీనివాస్, జె.బాల్‌రాజు, శ్రీహరి, వెంకటరమణ రాజు, అర్జున్, మహేష్ యాదవ్, రమేష్ తదితరులతో కలిసి పూడికతీత చేయించారు.

## షాదీ ముబారక్ చెక్‌ల పంపిణీ

కార్వాన్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో నివసించే 84 మందికి మంజూరైన షాదీ ముబారక్ చెక్‌లను ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్ శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడానికి అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, ఎంఐఎం నాయకులు మహ్మద్ హరూన్ ఫర్హాన్, అమీర్, వజీ ఉజ్జమా సిద్ధికీ తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం మార్చి 1

## వీహెచ్‌కు పరామర్శ

అంబర్‌పేట, మార్చి 1: స్వల్ప అస్వస్థతకు గురై దవాఖానలో చికిత్స పొందుతున్న మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావును బాగ్ అంబర్‌పేట డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం పరామర్శించారు. మాజీ కార్పొరేటర్ పి.నారాయణస్వామి, టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, స్థానిక నాయకుడు కేబుల్ గణేష్ తదితరులు ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

## బాడీ బిల్డర్‌కు సన్మానం

మహబూబ్‌నగర్‌లో జరిగిన మిస్టర్ షఫీ సమీ బాడీ బిల్డింగ్, ఫిజిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఘన విజయం సాధించి బంగారు పతకాన్ని గెలిచిన మహ్మద్ అతావుల్లాఖాన్‌కు శుక్రవారం కార్వాన్ నియోజకవర్గం టోలీచౌకీలో ఎంఐఎం యువ నాయకులు అబ్దుల్ సలాం ఖాలేది ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో షేక్ వాజిద్, షమ్, మాయా, షబ్బీర్ ఖాలేది, ఖాలెద్ ఖాలెదీ తదితరులు పాల్గొన్నారు. – అబిడ్స్ మార్చి 1

## 104 ఉద్యోగులకు వేతనాలు ట్రెజరీ ద్వారా చెల్లించాలి

**సీఐటీయూ ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**

ధర్నాలో మాట్లాడుతున్న సీఐటీయూ ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

కవాడిగూడ, మార్చి 1: 104 ఎఫ్‌డీహెచ్ ఎస్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించుటలో ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వమే నేరుగా ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర స్థాయి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 104 ఉద్యోగులు 2008 నుంచి డీఎస్సీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పాయింట్ పద్ధతిలో జీఓ నం.1636, మెమో నం. 20639ల ప్రకారం, పూర్తిగా ప్రభుత్వ అధీనంలోనే పనిచేస్తున్నారని, గత కొన్నేండ్లుగా ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా చాలీచాలని వేతనాలతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే వారికి ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలను ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు జె.వెంకటేశ్, అధ్యక్ష కార్యదర్శులు ఎండీ ఫసియోద్దీన్, కె.యాదా నాయక్, గౌరవాధ్యక్షుడు భూపాల్, కోశాధికారి కవిత, యూనియన్ నాయకులు వి.విజయవర్ధన్ రాజు, విద్యాసాగర్, నవీన్, సుభాష్ చంద్ర, శ్రీనివాస్, మన్మాథరావు, రాజేష్, రాజు పాల్గొన్నారు.

## యాదవ మహాసభ జాతీయ కార్యదర్శిగా రమేశ్

అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శిగా నియమితులైన ఏ.రమేశ్ యాదవ్‌ను కాచిగూడలో శుక్రవారం యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి రమేశ్ యాదవ్‌లు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మహేందర్ యాదవ్, మల్లేశ్ యాదవ్, రాజేందర్ యాదవ్, శ్రీహరి యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రవణ్ యాదవ్, రవి యాదవ్ పాల్గొన్నారు. –కాచిగూడ, మార్చి 1

## అమరవీరులకు వంగపల్లి నివాళి

మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ పాల్గొని అమర వీరుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం, ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలు వెలకట్ట లేనివన్నారు. కార్యక్రమంలో పి.శ్రీనివాస్, రమేష్, కొల్లూరి వెంకట్, శ్యాంరావు పాల్గొన్నారు. – ముషీరాబాద్, మార్చి 1

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

కాచిగూడ, మార్చి 1: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన ప్రకారం, గుర్తు తెలియని వ్యక్తి(55) గురువారం రాత్రి యాకత్‌పుర – ఉప్పుగూడ రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా అదే సమయంలో గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై నస్యం రంగు పూల చొక్క, నలుపు రంగు ప్యాంట్ ఉన్నది. కాగా, సదరు వ్యక్తి ఎత్తు 5.5 అడుగులు ఉన్నట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వివరాల కోసం 99486 95948లో సంప్రదించాలని కోరారు.

## స్లేట్ ద స్కూల్ చిన్నారుల వార్షికోత్సవం

అబిడ్స్‌లోని స్లేట్ ద స్కూల్ ప్రీ ప్రైమరీ చిన్నారుల వార్షికోత్సవం శుక్రవారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తెలంగాణ పండుగలు బోనాలు, బోలో తారారారా, గల్ తీసే మిస్టేక్, రాకాసి గడుసు పిల్ల, బంబం భోలే, కాలా చస్మా, జానీ జానీ వంటి పాటలపై డ్యాన్సులు చేస్తూ తల్లిదండ్రులను మంత్రముగ్ధులను చేశారు. విద్యార్థుల నృత్యాలను స్లేట్ ద స్కూల్ చైర్మన్ వాసిరెడ్డి అమర్నాథ్ పర్యవేక్షించారు. – రవీంద్రభారతి, మార్చి 1

## హామీలు నెరవేర్చలేక చేతులు ఎత్తేసిన కాంగ్రెస్

సభలో ప్రసంగిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

ముషీరాబాద్, మార్చి 1: ఉచిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చలేక చేతులు ఎత్తేసిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీని మూడోసారి అధికారంలోకి తీసుకురావాలని ఆయన ప్రజల్ని కోరారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో చేపట్టిన యాత్రలో భాగంగా పలు కూడళ్లలో శుక్రవారం ఏర్పాటు చేసిన వేదికలపై ఆయన ప్రసంగించారు. త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ 17 ఎంపీ స్థానాలను గెలువబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజల తీరు పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా ఉందని, ఉచిత హామీలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ